ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర
సంపుటి : 13
సంచిక : 364
పేజీలు : 5 వెల రూ. 2/-
శనివారం
23 ఏప్రిల్ 2026
PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

## ఆకునూరి మురళి రాజీనామా..!

బాధ్యత పూర్తి చేశానంటూ సీఎస్‌కు లేఖ



2 లో

# ఆదాయ లక్ష్యాలను అందుకోవాలి

## అధికారులకు మంత్రివర్గ ఉపసంఘం ఆదేశం

### భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉపసంఘం సమావేశం

హైదరాబాద్:
పన్ను ఎగవేతల వంటి లీకేజీలను అరికట్టి, బడ్జెట్ ఆదాయ లక్ష్యాలను అందుకోవాలని ఆదాయ వనరుల సమీకరణ మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. శుక్రవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉపసంఘం సమావేశం జరిగింది. దీనికి ఉపసంఘం సభ్యులు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో అదనపు ఆదాయ మార్గాల అన్వేషణ, వివిధ శాఖల ప్రగతిపై మంత్రుల బృందం అధికారులతో కలిసి సమీక్షించింది. ఈ సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. "ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అవసరాలకు అనుగుణంగా అదనపు ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. ముందస్తుగా నిర్దేశించుకున్న క్యాలెండర్ ప్రకారం అన్ని శాఖలు ఆదాయాన్ని పెంపొందించేందుకు శ్రమించాలి. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల ఉన్నతాధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి" అని సూచించారు. ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. మే 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సవరించిన (పెంచిన) భూముల మార్కెట్ విలువలు (రిజిస్ట్రేషన్ ధరలు) అమలులోకి రానున్నాయని అధికారులు ఈ సమావేశంలో మంత్రుల బృందానికి వివరించారు. దీని ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పరిశ్రమల శాఖకు సంబంధించిన హిల్ట్ పాలసీ మార్గదర్శకాలు సిద్ధమయ్యాయని, వీటికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నాయని అధికారులు వెల్లడించారు. కీలక శాఖల్లో వనరుల పురోగతి, రాబోయే రోజుల్లో సాధించాల్సిన ఆదాయ లక్ష్యాలపై మంత్రుల బృందం అధికారులకు దిశా నిర్దేశం చేసింది.



# డిప్యూటీ కలెక్టర్ అక్రమాస్తులు 100 కోట్లు..!

- మేడ్చల్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ అరెస్ట్
- మేడ్చల్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ అరెస్ట్
- 11 చోట్ల ఏకకాలంలో ఏసీబీ సోదాలు
- మామ పేరున 8 ఎకరాలు రిజిస్ట్రేషన్
- రూ.20 లక్షలు, 122 గ్రాముల బంగారం, కార్ల గుర్తింపు
- ఓ రియల్టర్ నుంచి 10 ఓపెన్ ప్లాట్లు గిఫ్ట్‌డీడ్

2 లో



# 80% కొంటే దేనికైనా రెడీ..

- ప్రభుత్వం పంట కొన్నట్టు నిరూపించు.. రేవంత్‌కు కేటీఆర్ సవాల్
- కొడంగల్‌లో అయినా.. రాష్ట్రంలో ఇంకెక్కడైనా సరే
- 80% వడ్లు కొన్నట్టు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమే!
- సవాల్‌ను స్వీకరించాలి.. శ్వేతపత్రం విడుదల చేయాలి
- అన్నపూర్ణలాంటి తెలంగాణ నేడు తల్లడిల్లుతున్నది
- మీకు భూముల దోపిడీపై ఉన్న శ్రద్ధ.. రైతులపై లేదేం?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం

2 లో



# ఆకునూరి మురళి రాజీనామా..!

**బాధ్యత పూర్తి చేశానంటూ సీఎస్‌కు లేఖ**
**తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ పదవికి గుడ్‌బై**
**బాధ్యత పూర్తి చేశానంటూ సీఎస్‌కు లేఖ**
**కేశవరావు కమిటీతో అప్రాధాన్యంగా మారిన కమిషన్**
**సిఫార్సులను సర్కార్ పట్టించుకోవడం లేదని మనస్తాపం**
**ఓ ఐఏఎస్‌తో తారస్థాయిలో విభేదాలు**



హైదరాబాద్, మే 22 :
తెలంగాణ విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం సీఎస్ కే రామకృష్ణారావుకు తన రాజీనామా లేఖను పంపించారు. తనకు ఇచ్చిన బాధ్యతను పూర్తిచేశానని, బాధ్యత పూర్తవడంతో రాజీనామా చేస్తున్నట్టు ఆ లేఖలో ప్రస్తావించారు. 2024 సెప్టెంబర్ 6న ఆకునూరి మురళి చైర్మన్‌గా తెలంగాణ విద్యా కమిషన్‌ను సర్కార్ ఏర్పాటు చేసింది. రెండేండ్ల కాలానికి ఆయన్ను చైర్మన్‌గా నియమించింది.
ఈ ఏడాది సెప్టెంబర్‌తో రెండేండ్ల పదవీకాలం పూర్తికానున్నది. నాలుగు నెలల పదవీకాలం ఉండగానే ఆయన రాజీనామా చేయడం కలకలం రేపుతున్నది. దూకుడు స్వభావం కలిగిన ఆకునూరి విద్యాకమిషన్ చైర్మన్ హోదాలో కొన్ని వివాదాలను మూటగట్టుకొన్నారు. అయితే కొంతకాలంగా ఆయన తీవ్రంగా మదనపడుతున్నారట. ఏం చేయాలన్నది తెల్చుకోలేక రాజీనామాకు సిద్ధపడ్డట్టు తెలిసింది.
విద్యాకమిషన్ తన పదవీకాలంలో 9 నివేదికలను సర్కార్‌కు సమర్పించింది. 434 సిఫార్సులు చేసింది. అయితే కమిషన్ సిఫార్సులను సర్కార్ సీరియస్‌గా తీసుకోలేదు. చాలా అంశాలను పట్టించుకొన్న దాఖలాల్లేవు. పైగా తానొకటి చెబితే.. సర్కార్ మరోటి చేయడం కూడా వివాదం రాజేసింది. దీంతో ఆయన పలుమార్లు బహిరంగంగానే తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.
మీడియా ఇంటర్వ్యూల్లోను సర్కార్‌పై బహిరంగ విమర్శలు చేశారు. టీచర్లకు జీతాలెక్కువ ఉన్నాయని, తగ్గించాలని ఆయన సిఫార్సు చేయడంతో ఉపాధ్యాయ వర్గం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనది. టీచర్లను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించాలని, ఎప్‌సెట్ రద్దు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఎత్తివేయాలని సూచించడం కూడావివాదానికి దారితీసింది. ఈ మొత్తం వ్యవహారాల నేపథ్యంలో కేకే కల్పించుకొని ప్రెస్‌మీట్ పెట్టి టీచర్ల జీతాలను తగ్గించబోమని ప్రకటన చేయాల్సి వచ్చింది.
ప్రచారంలో ఉన్న కొన్ని కారణాలు
ఇంటర్‌బోర్డును పాఠశాల విద్యలో విలీనం చేయాలని ఆయన చాలాకాలం క్రితం సర్కార్‌కు సూచించారు. కొంతకాలం క్రితం సీఎంతో జరిగిన సమావేశంలోనూ ఈ అంశం చర్చకు వచ్చింది. కానీ అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకోలేదు. మొన్నటికి మొన్న హడావుడిగా విలీనం చేసేందుకు ప్రయత్నించి తర్వాత వెనక్కితగ్గారు.
విద్యారంగాన్ని సమూలంగా సంస్కరించడానికి విద్యకు బడ్జెట్‌లో 18శాతం కేటాయింపులు చేయాలని సూచించారు. కానీ సర్కార్ 8.2 శాతం మాత్రమే కేటాయించింది.
ఆకునూరి నేతృత్వంలో విద్యాకమిషన్‌ను ఏర్పాటు చేసిన సర్కార్ తర్వాత తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపకల్పనకు 2025 ఆగస్టు 29న ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు నేతృత్వంలో మరో కమిటీ వేసింది. ఈ కమిటీలో ఆకునూరి మురళిని సభ్యుడిగా నియమించింది. దీంతో ఒక రకంగా ఆకునూరి కమిషన్‌ను బైపాస్ చేసినదన్న వాదనలున్నాయి. కేశవరావు కమిటీ నియామకంతో ఆకునూరి నేతృత్వంలోని కమిషన్ అప్రాధాన్యంగా మారిపోయింది.
మండలానికి రెండు పబ్లిక్‌స్కూల్స్ ఏర్పాటు చేయాలని, చిన్నవాటి స్థానంలో పెద్దవి ఏర్పాటు చేయాలని ఆయన ప్రముఖంగా వాదించారు. ఆరుట్ల స్కూల్‌ను మాడల్‌గా అభివృద్ధి చేశారు. యంగ్ ఇండియా స్కూళ్లకు ప్రాధాన్యతనిచ్చిన సర్కార్ ఈ సూచనలను పట్టించుకోలేదు.
సర్కార్ బడులు బలోపేతం కావాలంటే మూడేండ్లలోపు వారిని చేర్చుకోవాలని, అన్ని బడుల్లో నర్సరీని ప్రారంభించాలని సూచించారు. కానీ ప్రీప్రైమరీ పేరిట.. సర్కార్ 4 ఏండ్లు పైబడినవారికి మాత్రమే ప్రవేశాలు కల్పిస్తున్నది.
ఐఏఎస్‌తో విభేదాలు..
ఓ ఐఏఎస్ అధికారితో విభేదాలే ఆకునూరి మురళి రాజీనామాకు ప్రధాన కారణంగా తెలుస్తున్నది. చాలాకాలంగా సదరు అధికారితో ఆకునూరికి మనస్పర్థలున్నాయి. సర్కార్‌లో కీలకంగా ఉన్న ఆ అధికారి విద్యాకమిషన్‌ను అస్సలు లెక్కచేయడం లేదట. సదరు ఐఏఎస్ ఆకునూరి అంటేనే చిర్రుబుర్రులాడుతున్నారట. ఆకునూరి సైతం సదరు అధికారి పేరు ఉచ్చరించేందుకు కూడా ఇష్టపడటం లేదట. ఇటీవలే సర్కార్‌కు విద్యాకమిషన్ సమర్పించిన నివేదికలో కొందరు ఐఏఎస్‌ల పేర్లు ప్రస్తావించగా, సదరు అధికారి పేరు ప్రస్తావించకపోవడం మరింత నిప్పును రాజేసిందట.
ఈ నేపథ్యంలోనే ఆకునూరి రాజీనామాకు సిద్ధపడ్డట్టు ఆయన సన్నిహితవర్గాల ద్వారా తెలిసింది. ఆకునూరి రాజీనామాతో విద్యాకమిషన్ భవితవ్యంపై నీలినీడలు కమ్ముకొన్నాయి. ప్రస్తుతం పీఎల్ విశ్వేశ్వర్‌రావు, చారగొండ వెంకటేశ్, జ్యోత్స్న శివారెడ్డి కమిషన్ సభ్యులుగా కొనసాగుతున్నారు. ఆకునూరి స్థానంలో కొత్త చైర్మన్‌ను నియమిస్తారా? లేక కేశవరావు కమిటీ చాలన్న భావనతో కమిషన్‌ను పూర్తిగా రద్దుచేస్తారా? ఇప్పుడున్న సభ్యులతో కొనసాగిస్తారా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తం..మాజీ మంత్రి హరీశ్‌రావు

**బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే అమలు**
**ఫ్యూచర్ సిటీ పేరుతో రేవంత్ రియల్ వ్యాపారం**
**ఫార్మాసిటీకే కేంద్ర ప్రభుత్వ అనుమతులు ఉన్నాయి**
**రూల్స్ అతిక్రమిస్తే భూములు వెనకి ఇవ్వాల్సిందే : హరీశ**

హైదరాబాద్, మే 22 :
మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దు చేస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టంచేశారు. ఆ ప్రాంతంలో తిరిగి ఫార్మా సిటీనే పునరుద్ధరిస్తామని తేల్చిచెప్పారు. కేంద్ర పర్యావరణ శాఖ ఫార్మా సిటీకే అనుమతులు ఇచ్చింది అని గుర్తుచేశారు. నిబంధనల ప్రకారం.. 'ప్రాజెక్టులో 75 శాతం ఫార్మాసిటీ ఉండి, దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలైన ఎడ్యుకేషన్, హౌసింగ్ వంటివి మిగతా 25 శాతంలో రావాలి. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని పూర్తిగా తారుమారు చేస్తున్నది. 75 శాతం రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపారాలు చేసి, కేవలం 25 శాతమే ఫార్మా రంగానికి పరిమితం చేయాలని చూస్తున్నది. ఇది చట్ట ప్రకారం ఎంతమాత్రం చెల్లదు. ప్రాజెక్టులో ఇలాంటి డీవియేషన్లు (నిబంధనల ఉల్లంఘనలు) ఉంటే, సేకరించిన రైతుల భూములను తిరిగి వారికే ఇచ్చేయాలని పార్లమెంట్ చట్టం స్పష్టంగా చెప్తున్నది. ఇది నా మాట కాదు. చట్టం చెప్తున్న సత్యం' అని కుండబద్దలుకొట్టినట్టు చెప్పారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గురువారం ఎన్నారైల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇటీవల హైకోర్టులో ఒక కేసు విచారణ సందర్భంగా.. తాము ఫార్మా సిటీని కొనసాగిస్తున్నామని రేవంత్ ప్రభుత్వమే స్వయంగా కోర్టుకు అఫిడవిట్ సమర్పించిందని తెలిపారు.



రాజకీయ దురుద్దేశంతోనే ఫార్మాసిటీ పక్కకు
ఫార్మాసిటీ పూర్తయితే బీఆర్ఎస్‌కు మంచి పేరు వస్తుందనే కుళ్లు రాజకీయ ఉద్దేశంతోనే రేవంత్ సరార్ దీన్ని పకనబెట్టిందని హరీశ్ విమర్శించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో భూ ములు పంచిపెట్టి వెనుకదారిలో పెద్ద లబ్ధి పొందాలనే సెచ్ వేశారు' అని ఆరోపించారు

# 80% కొంటే దేనికైనా రెడీ..

**హైదరాబాద్, మే 22 :**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పినట్టు 80 శాతం పంట కొనుగోలు పూర్తయిందని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. రాష్ట్రంలోని ఏ కొనుగోలు కేంద్రానికైనా సరేనని, చివరికి సీఎం నియోజకవర్గం కొడంగల్‌కైనా వచ్చేందుకు రెడీగా ఉన్నామని, దమ్ముంటే తన సవాల్‌ను స్వీకరించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, ఆళ్ల వెంకటేశ్వర్లు, రేగా కాంతారావుతో కలిసి కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. పంట కొనుగోలు సంక్షోభం, అన్నదాతలు ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితులను ఏకరువుపెట్టారు. మొన్నటి ప్రెస్‌మీట్‌లో సీఎం అబద్ధాలు చెప్పారని ఎండగట్టారు. ముఖ్యమంత్రి డబ్బు సంచులపై పెడుతున్న శ్రద్ధ ధాన్యం సంచులపై పెడుతారని ఆశించి బహిరంగ లేఖ రాశానని, కానీ దురదృష్టవశాత్తు ఆయన అబద్ధాలు చెప్పి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలకు తెరలేపారని ధ్వజమెత్తారు. కనీసం వచ్చే క్యాబినెట్‌లోనైనా పంట కొనుగోలు సంక్షోభంపై చర్చించాలని, రైతుల కష్టాలే ఏకైక ఎజెండాగా చర్చించాలని డిమాండ్ చేశారు.
రైతుల ఆత్మహత్యలపై బుకాయింపు
పంట కొనుగోలులో దారుణంగా విఫలమైన ప్రభుత్వం అన్నదాతల ఆత్మహత్యలపై తప్పుడు లెక్కలు చెప్తున్నదని కేటీఆర్ మండిపడ్డారు. రైతుల మరణాలపై లేఖ ద్వారా ప్రభుత్వానికి సమాచారం ఇస్తే సివిల్ సైప్లె మంత్రి, సర్కార్ పెద్దలు 'ఎవరూ చనిపోలేదు' అని అతి కిరాతకంగా బుకాయించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మంత్రి సొంత జిల్లా నల్లగొండలోని నకిరేకల్ నియోజకవర్గానికి చెందిన నజీరుద్దీన్ అనే రైతు ధాన్యం కుప్పలపైనే కుప్ప కూలిపోయాడని, మంచిర్యాల జిల్లాలో ఒకే రోజు నలుగురు రైతులు మరణించారని గుర్తుచేశారు. వారిని ఆదుకోవాలని తమ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నాలు చేశారని చెప్పారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో వెంకటేశ్, మెదక్ జిల్లా కొల్చారంలో శ్రవణ్‌కుమార్.. ఇలా కొనుగోలు కేంద్రాల్లో చనిపోయిన రైతులు పది మందిపైనే ఉన్నారని, కానీ ఒక్కరూ చనిపోలేదని మంత్రి అనడం సిగ్గుచేటని నిప్పులు చెరిగారు.
'పంటలు కొనక పోవడంతో గగ్గోలు పెడుతూ రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు కూడా రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నరు. జనగామ జిల్లా ఏనెబావికి చెందిన పొన్నాల తిరుమలేశ్ అనే కాంగ్రెస్ కార్యకర్త కాంటా పెడుతలేరని అర్ధ నగ్నంగా నిరసన తెలిపాడని, కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలో రైతులంతా రహదారిపై బైఠాయించారని గుర్తుచేశారు. పదుల సంఖ్యలో రైతులు ప్రాణాలు కోల్పోయినా సీఎం మాత్రం నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్తున్నాడని విరుచుకుపడ్డారు. అవసరమైతే ప్రభుత్వానికి రైతుల మరణాల వివరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. 45 డిగ్రీల మండుటెండల్లో రైతులు పంటలు అమ్ము కొనేందుకు పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఐదారు జిల్లాల్లో తిరిగాకే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నానని స్పష్టంచేశారు.
పదేండ్లు అన్నపూర్ణగా విరాజిల్లిన తెలంగాణ, కాంగ్రెస్ పాలనలో తల్లడిల్లుతున్నది. రైతాంగం కన్నీరు పెడుతున్నది. హస్తంపార్టీ గద్దెనెక్కిన తర్వాత యాప్‌లలో తప్ప షాపుల్లో యూరియా దొరుకుతలేదు. రుణమాఫీ పూర్తి కాలేదు. రైతు భరోసా ఇవ్వలేదు. బోనస్‌ను ఖాతాల్లో జమ చేయలేదు. చివరికి పండించిన పంటను అమ్ముకునేందుకు అవకాశం లేదు.
అడుగడుగునా నిర్లక్ష్యం
ఆరుగాలం పండించిన పంటలను కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే కనీసం కాంటాపెట్టే పరిస్థితిలేదని, పెట్టినా 8 నుంచి 10 శాతం తరుగు తీసి రైతాంగాన్ని నిలువుదోపిడీ చేస్తున్నారని కేటీఆర్ వివరించారు. గన్నీ బ్యాగుల నుంచి మొదలుకొని సుత్లీ దారం వరకు ప్రతి అంశంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని దుయ్యబట్టారు. సెంటర్లలో నీటి సౌకర్యం కూడా కల్పించడం లేదని, వెయిటింగ్ చార్జీలు సైతం రైతులే కట్టుకోవాల్సి వస్తున్నదని వాపోయారు. రాష్ట్రంలో గన్నీ బ్యాగులు దొరుకడంలేదు కానీ గన్నులు మాత్రం విచ్చలవిడిగా దొరుకు తున్నాయని దెప్పిపొడిచారు. పట్టపగలే యథేచ్ఛగా కాల్పుల ఘటనలు, దొంగతనాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి ప్రతిపక్షాలు ఇస్తున్న సమాచారం, సలహాలు తీసుకొని పంట కొనుగోలు సంక్షోభాన్ని గట్టెక్కించాలని హితవుపలికారు.
'మేం అధికారంలో ఉన్నం.. అంతా మాకే తెలుసు.. ఎవరు చెప్పినా పట్టించుకోం' అని మూర్ఖంగా వ్యవహరించవద్దని సూచించారు. 'ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం మనుగడ సాగించలేవు' అని వ్యాఖ్యానించారు. బోనస్ ఎగ్గొట్టేందుకే సర్కార్ ధాన్యం కొనకుండా కుటిలపన్నాగం పన్నిందని మండిపడ్డారు. 'సచ్చి నోడి పెండ్లికి వచ్చిందే కట్నం' అన్నట్టు రైతులు దళారులకు అమ్ముకొనేలా కొనుగోలు ఆలస్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి హూంకరింపులు, బెదిరింపులు మాని పంట కొనుగోలుపై దృష్టి పెట్టాలని చురకలంటించారు. 'కాంగ్రెస్ నేత మా పార్టీ నేతకు ఫోన్ చేసి ప్రభుత్వం ధాన్యం కొనుడేంది? కేసీఆర్ లేని పనిపెట్టిండ్రు అని నిష్ఠూరమాడుతున్నరు.. ఇదీ రాష్ట్రంలోని పరిస్థితి' అని వివరించారు.
పెద్దమనిషి వచ్చి సుద్దులు చెప్పిండ్రు
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దారుణంగా పీడిస్తుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సైతం అదే పద్ధతిలో వ్యవహరిస్తున్నదని కేటీఆర్ విమర్శించారు. 'మొన్న ఢిల్లీ నుంచి రాష్ట్రానికి వచ్చిన పెద్ద మనిషి (మోదీ) చావు కబురు చల్లగా చెప్పిన్రు. యూరియా తక్కువ వాడాలి, బంగారం కొనవద్దు, పెట్రోల్ వాడొద్దని సలహాలిచ్చి రానున్న సంక్షోభాన్ని చెప్పకనే చెప్పిండ్రు' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'దరిద్రపు కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత కాలం రైతులకు ఇక్కట్లు తప్పవు.. రాష్ట్రంలో యూరియా దొరుకదు' అని దుయ్యబట్టారు. 'రేవంత్‌రెడ్డి, మంత్రులు భూ హారతి ద్వారా భూ దోపిడీపై పెట్టే శ్రద్ధ..భూమిని నమ్ముకున్న రైతులపై పెట్టాలి' అని హితవుపలికారు. క్రిశాంక్ బయటపెట్టిన వేం నరేందర్‌రెడ్డి భూ దోపిడీ, శంషాబాద్‌లో ముఖ్యమంత్రి అనుచరుడు సాగించిన వెయ్యికోట్ల భూ పందేరం వ్యవహారాలను ప్రస్తావించారు. 'రాష్ట్రంలో ఇంత దోపిడీ జరుగుతుంటే సీఎం మాత్రం వాటాలు పంచుకుంటూ చోద్యం చూస్తున్నారు.. ఆయనకు భూమిని కొల్లగొట్టడంపై ఉన్న ధ్యాస.. యూరియా సంచులపై లేదు'అని విరుచుకుపడ్డారు.
దిగిరాకుంటే ఉద్యమ కార్యాచరణ
రైతు డిక్లరేషన్ పేరిట రాహుల్‌గాంధీ నోటి నుంచి 34 హామీలిప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత నిండా ముంచిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సర్కార్ వైఖరిని ఎండగట్టేందుకే బీఆర్ఎస్ రైతు సంగ్రామ సభ పెట్టిందని గుర్తుచేశారు. 'ఆ సభలో నేను ముఖ్యమంత్రిని తిట్టలేదు.. గతంలో ఆయన మాట్లాడిన హౌలా, దివానా మాటలనే గుర్తుచేసిన' అని స్పష్టంచేశారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రభుత్వ పెద్దలు తప్పించుకున్నారని, నాలుగోసారి పెట్టుబడి సాయం ఎగ్గొట్టిన రేవంత్‌రెడ్డి..బెదిరింపు రాజకీయాలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా సోయి తెచ్చుకొని, వచ్చే క్యాబినెట్ సమావేశంలో పంట కొనుగోలుపై చర్చించి రైతులకు న్యాయం చేయాలని, కాంగ్రెస్ వచ్చిన తర్వాత మరణించిన వెయ్యి మంది రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ తరఫున ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, దిగిరాకుంటే ఉద్య మ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు

## పలు సూచనలు చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



అమీర్పేట్ మైత్రివనం చౌరస్తాలో మహోన్నతుడు, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీముఖ్యమంత్రి స్వర్గీయనందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహ ప్రతిష్టాపనకు సంబంధించిన పనులను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ శుక్రవారం ప్రత్య క్షంగా పరిశీలించారు. విగ్రహస్థాపనప్రాంతంలో జరుగుతున్న నిర్మాణపనులు, పరిసరాలఅభివృద్ధి, ప్రజలకు ఎటువంటిఇబ్బందులు కలగకుండాచేపడుతున్నఏర్పాట్లపైనిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో జూబ్లీహిల్స్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి చంద్రమోహన్

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



మొక్కుకున్న కోరికను తీర్చుకోవాలని కేంద్రమంత్రి తలచి కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనాలని వివిధ హోదాల మంత్రులకు, ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు, మీడియా మిత్రులకు అందరికీ ఆహ్వానం పలికారు. వారి ఆహ్వానం మేరకు జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయానికి వెళ్లి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ధనవంతులు పాత్ర పోషించారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ భారతీయ జనతా పార్టీ కొండపల్లి చంద్రమోహన్. ఈ కార్యక్రమంలో మోహన్ తో పాటు , తాత రవి, రాజు, అనిల్ మాము పాల్గొన్నారు

## డిప్యూటీ కలెక్టర్ అక్రమాస్తులు 100 కోట్లు..!

హైదరాబాద్ సిటీబ్యూరో, మే 22 /రంగారెడ్డి :
ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూఎల్సీ, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్‌ను అవినీతి నిరోధకశాఖ శుక్రవారం అరెస్ట్ చేసింది. నిందితుడి వద్ద రూ. 6,22,38,800 విలువైన ఆస్తులతోపాటు అబ్దుల్లాపూర్‌మెట్‌లోని పిగ్లీపూర్ గ్రామ పరిధిలో 8 ఎకరాల అనుమానాస్పద భూమికి సంబంధించిన పత్రాలను గుర్తించినట్టు ఏసీబీ వెల్లడించింది. మార్కెట్‌లో ఈ ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైగానే ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఏసీబీ అధికారుల కథనం ప్రకారం.. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న మర్రి వంశీమోహన్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు దృష్టిపెట్టారు.
శుక్రవారం వనస్థలిపురంలోని వంశీమోహన్ ఇంటితోపాటు అతని బంధువులు, బినామీలు, అతనితో కలిసి లావాదేవీలు జరిపిన వారిని గుర్తించి 11చోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏసీబీ డీఎస్పీ ఆనంద్‌కుమార్ నేతృత్వంలో ఈ తనిఖీలు జరిగాయి. సోదాల్లో రూ.4,46,28,000 విలువైన 19 ఓపెన్ ప్లాట్స్ డాక్యుమెంట్లు, ఎన్జీవో కాలనీలో ఒక ఇండిపెండెంట్ ఇల్లు, మణికొండ, మజీద్‌బండలో ఒక్కో ఫ్లాట్, ఇబ్రహీంపట్నం నర్రెపల్లిలో రెండు ఎకరాల్లో ఫామ్‌హౌస్(రూ.10 లక్షలు) ఉన్నట్టు గుర్తించారు. బ్యాంకులో రూ.20 లక్షల నగదు, 122 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.32 లక్షల విలువైన ఇన్నోవా క్రిస్టా, కియా కార్లను గుర్తించినట్టు వెల్లడించారు. మరిన్ని ఆస్తులు ఉన్నట్టు అనుమానాలున్నాయని, దర్యాప్తులో ఆ విషయాలు వెలుగులోకి వస్తాయని ఏసీబీ అధికారులు వివరించారు.తెలంగాణ సమాచారం ఇందులో భాగంగానే అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పిగ్లీపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్-17లో 8 ఎకరాల భూమిని 2023లో వంశీమోహన్ మామ విజయ్‌భాస్కర్ పేరున రిజిస్ట్రేషన్ అయ్యిందని, దీనిని ఆ తర్వాత ఓ రియల్టర్‌కు ధారాదత్తం చేసినట్టు గుర్తించి, మరిన్ని వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. రియల్టర్ నుంచి 10 ప్లాట్లు గిఫ్ట్‌డీడ్ చేయించుకున్నట్టు గుర్తించారు. ఈ మేరకు డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్టు ఏసీబీ అధికారులు వెల్లడించారు.కు, కార్యకర్తలకు, మీడియా మిత్రులకు అందరికీ ఆహ్వానం పలికారు. వారి ఆహ్వానం మేరకు జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయానికి వెళ్లి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ధనవంతులు పాత్ర పోషించారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ భారతీయ జనతా పార్టీ కొండపల్లి చంద్రమోహన్. ఈ కార్యక్రమంలో మోహన్ తో పాటు , తాత రవి, రాజు, అనిల్ మాము పాల్గొన్నారు.

## కాక్రోచ్‌పై అక్కసు.. సీజేపీకి చెక్ పెట్టేందుకు హిట్ జనతా పార్టీతో ట్రోలింగ్

**సామాజిక మాధ్యమాల్లో 'బొద్దింక' వ్యతిరేక శక్తుల యుద్ధం**

న్యూఢిల్లీ, మే 22:
రాత్రికి రాత్రే సోషల్ మీడియాలో పుట్టుకు వచ్చి దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)కి వస్తున్న ఆదరణను చూసి దేశంలోని పలు పార్టీలు ఉలిక్కిపడుతున్నాయి. నిరుద్యోగ యువతను ఉద్దేశించి ఇటీవల సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పుట్టుకొచ్చిన ఈ పార్టీని ఇప్పటికే లక్షలాది మంది అనుసరిస్తున్నారు. సీజేపీకి పెరుగుతున్న ఆదరణకు బ్రేక్ వేయడానికి తాజాగా 'హిట్ జనతా పార్టీ' పేరుతో డిజిటల్ వేదికపైకి ట్రోలింగ్ మొదలైంది. బొద్దింకలను చంపే ప్రసిద్ధ బ్రాండ్ 'హిట్' స్ప్రే పేరుని ఆధారంగా చేసుకుని ఏఐ సాయంతో దీని పోస్టర్‌ను డిజైన్ చేశారు.
ఈ పోస్టర్‌లో హిట్ స్ప్రే రసాయనం ధాటికి ఒక బొద్దింక గిలగిలా కొట్టుకుని చచ్చి పడిపోయినట్టుగా చూపించారు. పోస్టర్‌పై 'హిట్ జనతా పార్టీ' అని రాసి, కింద త్రివర్ణ పతాక రంగుల సర్కిల్‌లో 'స్వచ్ఛ ఘర్, సురక్షిత భారత్' అనే నినాదాన్ని జోడించారు. కాక్రోచ్ జనతా పార్టీకి చెక్ పెట్టడానికి, ఈ ట్రెండ్‌ను మరింత హాస్యాస్పదంగా మార్చడానికి కొందరు హిట్ జనతా పార్టీతో అక్కసు వెళ్లగక్కుతున్నట్టు తెలుస్తున్నది. అయితే ఈ అక్కసు వెనుక అధికార బీజేపీ పార్టీ హస్తం ఉందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. దీనిపై ఆ పార్టీ వారు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.
ప్రతిపక్షం అంది పుచ్చుకోవాలి: శశిథరూర్, కాంగ్రెస్ ఎంపీ.. సోషల్ మీడియాలో విపరీతమైన ప్రజాదరణ పొందిన వ్యంగ్య వేదిక 'కాక్రోచ్ జనతా పార్టీ'(సీజేపీ) 'ఎక్స్' ఖాతాను నిలిపివేయడాన్ని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తీవ్రంగా తప్పుబట్టారు. వైరల్ అవు తున్న ఈ ట్రెండ్‌ను గమనించి, యువతను తమవైపు తిప్పుకొనేందుకు ప్రతిపక్షపార్టీలు కృషి చేయా లని సూచిస్తూ, ఇది ప్రతిపక్షాలు తప్పక ఉపయోగించుకోవాల్సిన అవకాశం' అని శశి థరూర్ 'ఎక్స్'లో రాశారు. సీజేపీ ఖాతాను బ్లాక్ చేయడం తీరని నష్టం, తీవ్ర అవివేకం అని ఆయన పేర్కొ న్నారు. దేశంలోని యువత తమ భావాలను వ్యక్తీకరించేందుకు ఒక వేదిక ఉండాలని థరూర్ అన్నారు.
కేవలం ఐదు రోజుల్లోనే ఇన్‌స్టాగ్రామ్‌లో 15 మిలియన్ల కంటే ఎక్కువ(ప్రస్తుతం 19 మిలియన్లు దాటింది) ఫాలోవర్లను సంపాదించుకున్న 'కాక్రోచ్ జనతా పార్టీ' అసాధారణ వృద్ధి తనను ఎంతగానో ఆకర్షించిందని థరూర్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. 'యువత ఎదుర్కొంటున్న నిరాశా, నిస్పృహలను నేను అర్థం చేసుకోగలను. వారు ఈ వేదికతో ఎందుకు కనెక్ట్ అవుతున్నారో కూడా నాకు తెలుసు. అందుకే 'ఎక్స్'లో ఈ ఖాతాను నిలిపివేయడం తప్పు. యువత తమ భావాలను పంచుకోవడానికి ఒక వేదిక అవసరం. అందుకే సీజేపీ ఖాతాను మూసివేయకుండా, దానిని యథావిధిగా నడవనివ్వండని కోరారు.
'సీజేపీని మూసేయ్.. లేదంటే ప్రాణాలతో ఉండవ్'
కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కేకు చంపేస్తామంటూ సోషల్ మీడియాలో బెదిరింపులు వస్తున్నాయి. భారత్‌లో సీజేపీ 'ఎక్స్' ఖాతాను నిలిపివేసిన మర్నాడే ఆయన ఈ బెదిరింపు సందేశాలు వచ్చాయి. వాటిని ఆయన సోషల్ మీడియాలో షేర్ చేశారు. బోస్టన్‌లో ఉంటున్న దిప్కేకు వచ్చిన ఒక సందేశంలో సీజేపీ ఖాతాను మూసివేయడానికి డబ్బు ఇస్తామని, లేని పక్షంలో అమెరికాలోనే అతనిని చంపేస్తామని బెదిరించారు. మరో మెసేజ్‌లో తనకు దిప్కే నంబర్ దొరికిందని, అతని ఇల్లు ఎక్కడ ఉందో కనిపెట్టడానికి ఎక్కువ సమయం పట్టదని హెచ్చరించారు. ఈ పరిణామాల తరువాత దిప్కే 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' పేరుతో మరొక హ్యాండిల్‌ను ప్రారంభించగా, దానికి 1.62 లక్షలకు పైగా ఫాలోవర్లు వచ్చారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖనిజాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్, సీనియర్ నాయకులు దివంగత నేత వద్దేపల్లి నర్సింగరావు వర్ధంతి వేడుకలు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూ ఖనిజాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత నేత వద్దేపల్లి నర్సింగరావు 12వ వర్ధంతి వేడుకలు కూకట్పల్లిలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్పల్లి వివేకానంద నగర్ కాలనీలోని వీఎన్ఆర్ సర్కిల్ వద్ద వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు, కూకట్పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వద్దేపల్లి రాజేశ్వరరావు పాల్గొని స్వర్గీయ నర్సింగ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ నర్సింగరావు ప్రజాసేవకు జీవితాంతం అంకితభావంతో పనిచేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందించారని, రాజకీయాల్లో విలువలు, నిబద్ధత, ప్రజల పట్ల ప్రేమతో ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన చూపిన సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో వివిధ రాజకీయ పార్టీల స్థానిక నాయకులు, అభిమా నులు, కాలనీవాసులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వర్గీయ వద్దేపల్లి నర్సింగరావు గారికి ఘన నివాళులు అర్పించారు.

## కూకట్పల్లి సప్తగిరి కాలనీలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ – నిద్రవస్తలో అధికారులు...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ సప్తగిరి కాలనీ రోడ్ నెంబర్2 వద్ద డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతూ స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. గత మూడు రోజులుగా డ్రైనేజీ నీరు రోడ్లపై పారడంతో రోడ్డంతా మురుగు నీటితో నిండిపోవడంతో కాలనీవాసులు దుర్వాసన, దోమల సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారిపై డ్రైనేజీ నీరు చేరడంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు రాకపోకలకు తీవ్రమైన అంతరాయం కలుగుతుంది. పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## కూకట్పల్లి పాపిరెడ్డి నగర్‌లో రోడ్లకు మరమ్మతులు చేయించిన అధ్యక్షులు ఊట్ల చంద్రరెడ్డి


ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



కూకట్పల్లి పాపిరెడ్డి నగర్ లోని రోడ్ నెంబర్ 20సిలో సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉట్ల చంద్రారెడ్డి స్థానిక ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ఆదేశాలతో జిహెచ్ఎంసి అధికారులు సహకారం తో రోడ్ల మరమ్మతులు ముందుస్తుగా చేయించారు. త్వరలోనే స్కూల్స్ రి ఓపెన్ కావడం జరుగుతుంద నీ విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా వర్షాకాలం వస్తున్నందున గుంతలల్లో నీరు నీలిచి దోమలు చేరడం వలన డెంగ్యూ జ్వరాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందనీ ఊట్ల చంద్ర రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్. భగవంతరెడ్డి. లక్ష్మణ్ అరుణ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచన దిగ్గజం, ప్రశ్నించే గొంతుక, ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు అస్తమయం..

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



ప్రజలకు అధికారులు జవాబుదారిగా పనిచేయాలని కోరుకునే ఆలోచన దిగ్గజం, ప్రశ్నించే గొంతుక,ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు ఇకలేరు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని మలేషియన్ టౌన్ షిప్ (రెయిన్ ట్రీ పార్క్) లో నివాసం ఉంటున్న ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అనారోగ్యం కారణంగా ఇటీవల ఆసుపత్రిలో చేరిన ఉప్పల గోపాలరావు చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు తుది శ్వాస విడిచారు. ఆయన పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అపోలో మెడికల్ కళాశాలకు అందజేశారు. గుంటూరు జిల్లా బ్రాహ్మణ కోడూరు గ్రామంలో ఉప్పల లక్ష్మీనారాయణ ఉదయ లక్ష్మీ దంపతులకు 1-3-1936న జన్మించారు. చిన్నప్పటినుండి సామాజిక స్పృహ గల విద్యార్థిగా ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. వ్యాపారం చేస్తే పదిమందికి మేలు చేకూర్చవచ్చనే ఉద్దేశంతో రైస్ మిల్ వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. మిర్యాలగూడలో మొట్ట మొదటి రైస్ మిల్ ను స్థాపించారు. కష్టపడే వాడికి కమ్మనైన భోజనం దొరకాలి అన్న ఉద్దేశంతో 1976 సంవత్సరంలో ప్రజా ఆలోచన వేదికను ప్రారంభించారు. అప్పటి నుండి సమాజంలో నెలకొన్న అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నించడానికి ఎన్నో సభలు సమావేశాలు ఏర్పాటు చేశారు. సమాజంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా ప్రతినిధులను ప్రోత్సహించేవారు. సామాజిక స్పృహతో సమాజంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రజా సమస్యల కోసం అధికారులు జవాబుదారీగా ఉండాలని కోరేవారు. ప్రతి ఏడాది క్రమశిక్షణతో పని చేసే మున్సిపల్ సఫాయి కార్మికులను సన్మానించేవారు. ప్రతి ఏడాది ఉత్తమ విద్యార్థులకు నగదు వారితోషకం అందించి ప్రోత్సహించారు. తన జీవితమంతా పేద ప్రజల కోసం న్యాయం ధర్మం చట్టం పోరాటాలతో ప్రజల పక్షాన ఉన్న స్వర్గీయ ఉప్పల గోపాలరావు మరణానంతరం సైతం తన ఇష్ట ప్రకారం తన పార్థివ దేహాన్ని మెడికల్ కళాశాలకు అందించాలని సూచించడంతో అంతిమ గడియలను సైతం సమాజానికి అంకితం చేయడం విశేషం.

## వెంకటేశ్వర నగర్‌లో విద్యుత్ సమస్య పరిష్కరించాలి

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



వెంకటేశ్వర్ నగర్ డివిజన్‌లో వెంకటేశ్వర్ నగర్ రోడ్ నెంబర్ 7లో నెలకొన్నటువంటి విద్యుత్ సమస్య పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని చంద్రకాంతరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సీనియర్ నాయకులు జి. సంజీవరెడ్డితో కలిసి విద్యుత్ శాఖ ఇన్చార్జ్ ధీరజ్‌తో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో బడుగు సతీష్, వారి టీం

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



అమ్మలగన్న అమ్మ, జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దేవాలయంలో కుటుంబ సమేతంగా, అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు కేంద్ర మంత్రి జి .కిషన్ రెడ్డి. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న వేలాదిమంది భక్తులు, కార్యకర్తలు, నాయకులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు జి .కిషన్ రెడ్డి. ఈ అన్నప్రసాద కార్యక్రమానికి కిషన్ రెడ్డి ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొని పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకున్నారు జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులు బడుగు సతీష్ ,వారి టీం. ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న వారి టీంలో ఉన్న వారిలో బరిగేల జ్ఞానేశ్వర్, పులి రామ్మోహన్, పాల్గొన్నారు.

## టీబీజెఎసి చైర్మన్‌గా కొల్లిపర నాగరాజ్ నియామకం


ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడాలో జరిగిన కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కమిటీ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించుటకు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయటానికి కొల్లిపర నాగరాజును టీబీజేఏసీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం చైర్మన్‌గా నియమించడం జరిగింది అని తెలంగాణ బస్తీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గోసుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్.పార్టీ ఇంచార్జ్ మాగంటి సునీత, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో కొల్లిపర నాగరాజు కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొల్లిపర నాగరాజు మాట్లాడుతూ ఈ పదవి నాకు బాధ్యతను పెంచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తెలంగాణ బస్తీ జెయింట్ కమిటీ వైస్ చైర్మన్ సల్లా శ్రీనివాస్ యాదవ్ తో పాటు జెహెచ్ఎంసి గ్రేటర్ హైదరాబాద్ వైస్ చైర్మన్ అమ్మాజీ ,అశోక, పూడి రవి కళ్యాణ్ (సీనియర్ నాయకులు) ,షబ్బీర్ ప్రసాద్ చౌదరి, శ్రీనివాస్ రెడ్డి, నాగు, ఇస్మాయిల్ అధిక సంఖ్యలో బస్తివాసులు పాల్గొన్నారు.

## ఫేస్ 1లో జరిగే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ వినియోగించుకోండి – స్కంద హాస్పిటల్ ఎండి ప్రసన్న కుమార్..

ఏ ఎం న్యూస్, పటాన్చెరు :




డబ్బులు తీసుకొని వైద్యం చేసే ఈ రోజుల్లో స్కంద హాస్పిటల్ (నల్లగండ్ల) నుంచి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని తలచి ప్రతి శుక్రవారం, ఆదివారం విభిన్నమైన ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచిత వైద్య శిబిరాన్ని గత ఐదు సంవత్సరాల నుంచి ఈ ఏర్పాటు చేస్తున్నారు స్కంద హాస్పిటల్ ఎండి, డాక్టర్ ప్రసన్న కుమార్ (జనరల్ ఫిజిషియన్). అందులో భాగంగానే సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం నూతనంగా జిహెచ్ఎంసి లో కలిసిన తెల్లాపూర్ డివిజన్ కి సమీపంలోని కెసిఆర్ నగర్ డబల్ బెడ్ రూమ్ ఫేస్ 1 లోని రెండో బ్లాక్ (2),మూడో బ్లాక్ (3) మధ్యలో ఉన్న రోడ్డులో 24/5/2026 ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా స్కంద హాస్పిటల్ ఎండి డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే భావనతోనే, ఏదైతే ప్రాంతం మేము నిర్ణయించామో, ఆ ప్రాంతానికి మా తరఫున నిష్ణాతులైన డాక్టర్స్ ను పంపించి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా స్కంద హాస్పిటల్ జనరల్ మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతూ ఆదివారం జరిగే ఉచిత వైద్య శిబిరంలో సాధారణ వైద్యం (జనరల్), ఆర్థోపెడిక్, గైనకాలజిస్ట్, బిపి /షుగర్, పెడియాస్టిక్, మొదలగు సేవలు ఉంటాయని అన్నారు. మోహన్ బాబు (మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్) మాట్లాడుతూ కెసిఆర్ నగర్ డబల్ బెడ్ రూమ్ ఫేస్ టు (2) లో మేము ప్రతి శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు ఈ ఆదివారం (24/5/2026) ఫేస్ 1 లోని 2 వ బ్లాక్ ,3 వ బ్లాక్ మధ్య రోడ్ లో జరిగే వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ఫేస్ వన్ (1) వాసులతో పాటు ఫర్ చుట్టుపక్కల ప్రాంతాల వారు వినియోగించుకోవాలని కోరారు.



## సికింద్రాబాద్ జోన్ హబ్సిగూడలో 25 స్పా సెంటర్లపై డీసీపీ ఆకస్మిక తణికీలు..

ఏ ఎం న్యూస్ ఓయూ:



ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని 25 స్పా, మసాజ్ సెంటర్లపై శుక్రవారం సాయంత్రం స్పెషల్ డ్రైవ్లో బాగంగా సికింద్రాబాద్ జోన్ పోలీసులు ఆకస్మిక తణికీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డీసీపి రక్షితమూర్తి పాల్గొన్నారు. హబ్సిగూడ, తార్నాక ప్రాంతాల్లోని పలు స్పా, మసాజ్ సెంటర్లకు వెళ్లి నిబంధనలు పాటిస్తున్నారా లేదా, పని చేసే సిబ్బందికి అర్హతా సర్టిఫికేట్లు ఉన్నాయా, క్రాస్ మసాజ్ వంటి అనే విషయాలపై ఆరా తీసారు. ట్రేడ్ లైసెన్స్, పర్మిషన్లు ఉన్నాయా, మైనర్లు పని చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. బయటి రాష్ట్రాల నుంచి ఇక్కడ పని చేసే వారికి సరైన ధృవీకరణ పత్రాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ అందరూ సీసీ టీవీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తే ఆ సెంటర్లను సీజ్ చేయడంతో పాటు చట్టపరంగా కఠిన చర్యలుంటాయనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ జగన్, డీఐ లెనిన్బాబు, ఎస్ ఐ లు జయచంద్ర, చంద్రశేఖర్,కరుణాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వడదెబ్బతో చిరు వ్యాపారి మృతి.. కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి

ఏ ఎం న్యూస్ యాదగిరిగుట్ట:



యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డుకు చెందిన చిరు వ్యాపారి సుంచు శ్రీనివాస్ (58) వడదెబ్బకు గురై మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే.. శ్రీనివాస్ పాతగుట్ట దేవాలయానికి వెళ్లే మార్గంలో రేకుల షెడ్డులో చిన్న వ్యాపారం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించేవారు. గత కొద్ది రోజులుగా నమోదవుతున్న రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు, వడగాలుల ప్రభావంతో రేకుల షెడ్లలో తీవ్ర ఉష్ణ పరిస్థితులు నెలకొన్నాయి. అప్పటికే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న శ్రీనివాస్ శుక్రవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా అస్వస్థతకు గురై కుప్పకూలారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా, మార్గమధ్యంలోనే ఆయన మృతి చెందినట్లు సమాచారం. అనంతరం వైద్యులు పరీక్షించి వడదెబ్బ కారణంగానే మరణం సంభవించినట్లు నిర్ధారించినట్లు తెలిసింది. శ్రీనివాస్ కుటుంబానికి ఆయనే ఏకైక జీవనాధారం కావడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటన యాదగిరిగుట్ట కొండ ప్రాంతంలో భక్తులకు సేవలు అందిస్తూ రేకుల షెడ్లలో వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారుల దయనీయ పరిస్థితిని మరోసారి వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా స్థానికులు, ప్రజా సంఘాల ప్రతినిధులు స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వడదెబ్బ మృతుల కుటుంబాలకు ప్రకటించిన రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియాను శ్రీనివాస్ కుటుంబానికి వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే యాదగిరిగుట్టలో వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు రక్షిత షెడ్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సికింద్రాబాద్‌లో ఘనంగా ఆదం విజయకుమార్ జన్మదిన వేడుకలు – సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులు, కార్యకర్తలు

ఏ ఎం న్యూస్ ఓయూ:



సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకుడు ఆదం విజయకుమార్ జన్మదిన వేడుకలు నగరంలోని పలు ప్రాంతాల్లో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా లాలాపేట్‌కు చెందిన మున్నూరు కాపు సంఘం నాయకులు గర్ష మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆకుల సంపత్ కుమార్, చందుపట్ల సంజయ్ కుమార్, చందుపట్ల అరవింద్ తదితరులు పాల్గొని ఆదం విజయకుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆదం విజయకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆహ్వానించిన రాహుల్ దేస్పాండేతో పాటు నరేంద్ర చారి..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



అఖిల భారత బ్రాహ్మణ అర్చక సేవా సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మశ్రీ ప్రతిష్ట బ్రహ్మ రాహుల్ దేశ్పాండే తో పాటు బ్రాహ్మణ అర్చక సేవా సమైక్య తెలంగాణ రాష్ట్ర నాయకులు బాలనగర్ మాజీ కార్పొరేటర్ నరేంద్ర చారి ఆధ్వర్యంలో తెలంగాణ ఫోటోగ్రాఫర్స్ తో ఈనెల( మే 25వ తేదీన రవీంద్ర భారతిలో ఉదయం 11 గంటలకు సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని 25/5/2026 ఆదివారం జరిగే సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొనాలని, రాహుల్ దేశ్పాండేతో పాటు నరేంద్ర చారి ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్స్‌తో కలిసి వెళ్ళి ఆహ్వాన పత్రికను అందజేశారు..